# కాజువేలి వాటర్‌షెడ్ ప్రాంతం ఎక్కడ ఉంది?

**వివరణాత్మక సమాధానాలతో**
**(అన్ని రకాల పోటీ పరీక్షలకు ఉపయుక్తం)**



### డిసెంబర్ 8 తరువాయి...

**17. అమెజాన్ రెయిన్ ఫారెస్ట్‌ను కలిగిలేనిది ఏది?**
ఎ) బ్రెజిల్ బి) అర్జెంటీనా
సి) గయానా డి) పెరూ
**సమాధానం: బి**

**వివరణ:** బ్రెజిల్‌లోని అమెజాన్ రెయిన్ ఫారెస్ట్ 2024 మొదటి నాలుగు నెలల్లో రికార్డు స్థాయిలో అతిపెద్ద మంటలను చవిచూసింది.

**అమెజాన్ రెయిన్ ఫారెస్ట్**
- అమెజాన్ రెయిన్ ఫారెస్ట్ దక్షిణ అమెరికాలో భారీ విస్తీర్ణంలో (6.7 మిలియన్ చ.కి.మీ) విస్తరించి ఉంది.
- దాదాపు 60% రెయిన్ ఫారెస్ట్ బ్రెజిల్‌లో ఉంది. మిగిలినది ఇతర ఎనిమిది దేశాలతో పంచుకోబడింది. అవి బొలీవియా, కొలంబియా, ఈక్వెడార్, గయానా, పెరూ, సురినామ్, వెనెజులా, ఫ్రెంచ్ గయానా.

**18. కింది దేశాల్లో బాల్టిక్ సముద్ర పరివేష్టిత దేశాలు ఏవి?**
1. ఫిన్లాండ్ 2. నార్వే
3. స్వీడన్ 4. లాత్వియా
**సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**
ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4
**సమాధానం: (సి)**

**వివరణ:** బాల్టిక్ సముద్రం, భూ గ్రహం మీద గల అతి పిన్న వయస్సు గల సముద్రం. ఇది గత మంచు యుగం చివరిలో హిమానీ నదాలు వెనక్కి తగ్గడంతో దాదాపు 10,000-15,000 సంవత్సరాల క్రితం ఉద్భవించింది.
- ఇది ఉత్తర ఐరోపాలో ఉంది. డెన్మార్క్, ఎస్తోనియా, ఫిన్లాండ్ జర్మనీ, లాత్వియా, లిథువేనియా, పోలాండ్, రష్యా, స్వీడన్‌లచే పరివేష్టితమై ఉంది.

**19. పప్పుధాన్యాల ప్రస్తావనతో కింది స్టేట్‌మెంట్లలో సరైనది?**
1. పప్పుధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారతదేశం రెండో స్థానంలో ఉంది.
2. ఖరీఫ్, రబీ సీజన్లలో పప్పుధాన్యాలు పండించినప్పటికీ రబీ సీజన్ మొత్తం ఉత్పత్తిలో 60 శాతం కంటే ఎక్కువ వాటాను అందజేస్తుంది.
సరైన సమాధానాన్ని ఎంచుకోండి.
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: (బి)**

**వివరణ:** 2024, ఏప్రిల్‌లో పప్పుధాన్యాల వార్షిక రిటైల్ ద్రవ్యోల్బణం 16.84%, దిగుమతులు ఏడేళ్ల గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి.

**భారతదేశంలో పప్పుధాన్యాల ఉత్పత్తి**
- భారతదేశం ప్రపంచంలోనే అతిపెద్ద ఉత్పత్తిదారు (ప్రపంచ ఉత్పత్తిలో 25%), వినియోగదారు (ప్రపంచ వినియోగంలో 27%), దిగుమతిదారు (14%).
- ఆహార ధాన్యాల కింద పప్పుధాన్యాలు దాదాపు 20 శాతం విస్తీర్ణంలో ఉన్నాయి. దేశంలోని మొత్తం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో దాదాపు 7-10 శాతం వాటా కలిగి ఉన్నాయి.
- ఖరీఫ్, రబీ సీజన్లలో పప్పుధాన్యాలు పండించినప్పటికీ రబీ సీజన్ మొత్తం ఉత్పత్తిలో 60 శాతం కంటే ఎక్కువ వాటాను అందజేస్తుంది.
- పంజాబ్, హర్యానా, పశ్చిమ ఉత్తరప్రదేశ్, పశ్చిమ బెంగాల్ డెల్టా ప్రాంతం, కోస్తా ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ తీర, తూర్పు కర్ణాటక, మహారాష్ట్రలోని కొన్ని ప్రాంతాలు అధిక పప్పుధాన్యాల ఉత్పాదకత కలిగిన ప్రాంతాలు.

**20. కింది స్టేట్‌మెంట్లను పరిగణించండి.**
1. భారతదేశం 2వ అతిపెద్ద బొగ్గు దిగుమతిదారు, వినియోగదారు, ఉత్పత్తిదారు.
2. దేశంలో అత్యధిక బొగ్గు నిల్వలు జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నాయి.
**పై స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు
**జవాబు: (సి)** - రెండు స్టేట్‌మెంట్లు సరైనవి.

**వివరణ:**
- దేశ విద్యుత్ ఉత్పత్తిలో బొగ్గు 70% పైగా వాటాను కలిగి ఉంది.
- దేశం 2వ అతిపెద్ద బొగ్గు దిగుమతిదారు, వినియోగదారు, ఉత్పత్తిదారు.
- దేశంలో అత్యధిక బొగ్గు నిల్వలు జార్ఖండ్, ఒడిశా, ఛత్తీస్‌గఢ్‌లో ఉన్నాయి.

**21. కింది స్టేట్‌మెంట్లను పరిగణించండి.**
1. ఒక దేశ బేస్‌లైన్ నుంచి 12 నాటికల్ మైళ్ల వరకు Contiguous Zone ఉంటుంది.
2. ప్రత్యేక ఆర్థిక మండలి (EEZ) బేస్‌లైన్ నుంచి 200 నాటికల్ మైళ్ల వరకు విస్తరించి ఉంటుంది.
**పై స్టేట్‌మెంట్లలో సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: (బి)**

**వివరణ:**
**స్టేట్‌మెంట్-1 సరైనది కాదు:** టెరిటోరియల్ వాటర్స్ (12 నాటికల్ మైళ్లు): దేశ ప్రాదేశిక జలాలు బేస్‌లైన్ నుంచి 12 నాటికల్ మైళ్ల వరకు విస్తరించి ఉన్నాయి.
- ఈ జోన్‌లో దేశం పూర్తి సార్వభౌమాధికారాన్ని అమలు చేస్తుంది. ఈ పరిధిలోనే దేశంలోని తీర ప్రాంతాలు, ఓడరేవులను కలిగి ఉంటుంది.
- Contiguous Zone (24 నాటికల్ మైళ్లు): ప్రాదేశిక జలాలకు ఆవల, అదనంగా మరో 12 నాటికల్ మైళ్లు Contiguous Zone విస్తరించి ఉంటుంది.
- ప్రాదేశిక సముద్ర జోన్‌లో కస్టమ్స్, పన్నులు, ఇమ్మిగ్రేషన్ లేదా పారిశుద్ధ్య చట్టాలపై ఉల్లంఘనలను నిరోధించడానికి లేదా శిక్షించడానికి చర్యలు తీసుకోవచ్చు.

**స్టేట్‌మెంట్-2 సరైనది:** ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్ (EEZ): EEZ బేస్‌లైన్ నుంచి 200 నాటికల్ మైళ్ల వరకు విస్తరించి ఉంది.
- ఈ జోన్‌లో ఫిషరీష్, హైడ్రోకార్బన్ల వంటి సహజ వనరులను అన్వేషించడానికి, పరిరక్షించడానికి, నిర్వహించడానికి ప్రత్యేక హక్కులు ఉంటాయి.

**గమనిక:** ప్రాదేశిక జలాలు, EEZ మధ్య వ్యత్యాసం ఏమిటంటే మొదటిది జలాలపై పూర్తి సార్వభౌమాధికారాన్ని అందజేస్తుంది. రెండోది కేవలం పేరుకు మాత్రమే 'సార్వభౌమాధికారం'. ఇది సముద్రపు ఉపరితలం కింద ఉన్న తీర ప్రాంత హక్కులను సూచిస్తుంది. ఉపరితల జలాలు అంతర్జాతీయ జలాలు.

**22. నీలగిరి పర్వతాలకు సంబంధించి సరైనది/సరైనవి?**
1. తమిళనాడు, కర్ణాటక, కేరళ ట్రై-జంక్షన్ వద్ద ఉన్నాయి
2. నీలగిరి పర్వతాల్లో ఎత్తయిన శిఖరం మహేంద్రగిరి
**సరైన సమాధానాన్ని ఎంచుకోండి.**
ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: (ఎ)**

**వివరణ:** సందర్భం: 2024, మార్చిలో తమిళనాడులోని నీలగిరిలోని కూనూర్ అటవీ శ్రేణిలో అడవుల్లో మంటలు చెలరేగాయి.
- నీలగిరి పర్వతాలు పశ్చిమ కనుమల్లో భాగంగా ఉన్నాయి. దాన్ని తూర్పు కనుమలతో కలుపుతాయి.
- ఇవి దేశంలోని తమిళనాడు, కర్ణాటక, కేరళ అనే మూడు రాష్ట్రాల ట్రై-జంక్షన్ వద్ద ఉన్నాయి.
- నీలగిరి పర్వతాల్లో ఎత్తయిన శిఖరం దొడబెట్ట. దీని ఎత్తు 2,637 మీటర్లు.
- నీలగిరి కొండలు UNESCO ప్రపంచ వారసత్వ ప్రదేశం అయిన నీలగిరి బయోస్పియర్ రిజర్వ్‌లో భాగం.

**23. సహజంగా లభించే ఖనిజమైన ఆస్బెస్టాస్‌కు సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
1. ఆస్బెస్టాస్‌ను బహిర్గతం చేయడం వల్ల మీసోథెలియోమా వంటి తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.
2. నిర్మాణం, దిగుమతి లేదా వ్యాపారంలో ఆస్బెస్టాస్ వినియోగాన్ని నిరోధించే చట్టం దేశంలో లేదు.
పై స్టేట్‌మెంట్లలో ఏది సరైనది/సరైనవి?
ఎ) 1 బి) 2
సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: (సి)**

**వివరణ:** 2024, మార్చిలో యునైటెడ్ స్టేట్స్ ఎన్విరాన్‌మెంటల్ ప్రొటెక్షన్ ఏజెన్సీ (EPA) అన్ని రకాల ప్రాణాంతక క్యాన్సర్ కారక ఆస్బెస్టాస్‌పై సమగ్ర నిషేధాన్ని ప్రకటించింది.

**స్టేట్‌మెంట్-1 సరైనది**
- ఆస్బెస్టాస్ అనేది సహజంగా లభించే ఖనిజం. దాని వేడి, రసాయన నిరోధకత, తన్యత బలం, ఇన్సులేటింగ్ లక్షణాల కారణంగా వివిధ పరిశ్రమల్లో విస్తృతంగా ఉపయోగించబడుతుంది.
- ఏది ఏమైనప్పటికీ ఇది ఒక క్యాన్సర్ కారకం. దాన్ని బహిర్గతం చేయడం వల్ల ఊపిరితిత్తుల క్యాన్సర్, మెసోథెలియోమా, ఆస్బెస్టాస్‌తో సహా తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు దారి తీయవచ్చు. ఇది ప్రతి సంవత్సరం అమెరికాలో 40,000 కంటే ఎక్కువ మరణాలకు కారణమవుతుంది.

**స్టేట్‌మెంట్-2 సరైనది**
- 1993లోనే భారతదేశం ఆస్బెస్టాస్ మైనింగ్‌ను నిషేధించింది. నిర్మాణం, దిగుమతి లేదా వాణిజ్యంలో దాని వినియోగాన్ని నిరోధించే చట్టం ఏదీ దేశంలో లేదు.
- ఫలితంగా సిమెంట్ నుంచి బ్రేక్ భాగాల వరకు ప్రతి దానిలోనూ ఆస్బెస్టాస్ విస్తృతంగా ఉపయోగించబడుతుంది.
- గ్లోబల్ ఆస్బెస్టాస్ దిగుమతుల్లో దాదాపు సగానికి పైగా వాటాను భారత్ కలిగి ఉంది.

**24. ఇటీవల వార్తల్లో కనిపించిన కాజువేలి వాటర్‌షెడ్ ప్రాంతం ఎక్కడ ఉంది?**
ఎ) కేరళ బి) గోవా
సి) తమిళనాడు డి) కర్ణాటక
**సమాధానం: (సి)**

**వివరణ:** ఇటీవల తమిళనాడులోని కాజువేలి వాటర్‌షెడ్ ప్రాంతం వరల్డ్ మాన్యుమెంట్స్ ఫండ్ వాచ్ 2025కి నామినేషన్ కోసం ప్రతిపాదించబడింది.
- కాజువేలి వాటర్‌షెడ్ ప్రాంతం: ఇది పురాతనమైన 'ఎరి' నెట్‌వర్క్‌కు ప్రసిద్ధి చెందిన ముఖ్యమైన పర్యావరణ ప్రాంతం. ఇది వేల సంవత్సరాల క్రితం సృష్టించిన ట్యాంకుల అద్భుతమైన నెట్‌వర్క్.
- ఇది విల్లుపురం జిల్లాలో ఉంది. జింగీ నుంచి మరక్కానం వరకు తమిళనాడులోని ఆరోవిల్ పీఠభూమి వరకు విస్తరించి ఉంది.
- నామినేషన్ పూర్తయితే మున్నూరు గ్రామంలో వాటర్‌షెడ్ ద్వారా, దాని వెలుపల ప్రతిరూపం చేయగల హెరిటేజ్ టూల్‌కిట్‌ను అభివృద్ధి చేయడానికి పైలట్ ప్రాజెక్టులు అమలు చేయబడతాయి.

**25. హుగ్లీ నదికి సంబంధించి కింది ప్రకటనలను పరిగణించండి.**
1. ఇటీవల భారత మొదటి అండర్-రివర్ మెట్రో టన్నెల్ హుగ్లీ కింద నిర్మించారు
2. హుగ్లీ నది గంగానదికి సంబంధించి పశ్చిమ పంపిణీదారులు
**పై స్టేట్‌మెంట్లలో సరైనది/సరైనవి?**
ఎ) 1 బి) 2 సి) 1, 2 డి) 1, 2 కాదు
**సమాధానం: (సి)**- రెండు ప్రకటనలు సరైనవి

**వివరణ:**
- ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కోల్‌కతాలో దేశ మొదటి అండర్ రివర్ మెట్రో సొరంగాన్ని ప్రారంభించారు.
- మెట్రో టన్నెల్ తూర్పు-పశ్చిమ మెట్రో కారిడార్‌లో భాగం. హౌరా మైదాన్, ఎస్ప్లానేడ్ మధ్య హుగ్లీ నది కింద వెళుతుంది.
- ఈ ప్రాంతం దేశంలోనే అత్యంత లోతైన మెట్రో స్టేషన్‌ను కలిగి ఉంది. హౌరా మెట్రో స్టేషన్ భూమికి దాదాపు 32 మీటర్ల దిగువన ఉంది.
- దేశంలో మొదటి భూగర్భ మెట్రో ఆపరేషన్ 1984లో కోల్‌కతాలో ప్రారంభించారు.
- దేశంలోని మెట్రో నెట్‌వర్క్ ప్రస్తుతం USA, చైనా తర్వాత ప్రపంచంలోనే మూడో అతిపెద్దది.

**హుగ్లీ నది**
- ఇది గంగానదికి పశ్చిమ డిస్ట్రిబ్యూటరీ, హుగ్లీ నదిలోకి ప్రవహించే నీటిలో ఎక్కువ భాగం మానవ నిర్మిత ఫరక్కా ఫీడర్ కెనాల్ ద్వారా అందిస్తుంది.
- నది ఎగువన ఉన్న ప్రాంతాన్ని భగీరథి అని పిలుస్తారు. దిగువ నదీ తీరాన్ని హుగ్లీ అని పిలుస్తారు.

కె.భాస్కర్ గుప్తా
హైదరాబాద్



### విద్య, ఉద్యోగ సమాచారం

**కోస్ట్‌గార్డ్‌లో...**

భారత రక్షణ శాఖ పరిధిలోని ఇండియన్ కోస్ట్‌గార్డ్‌లో అసిస్టెంట్ కమాండెంట్ పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.

- **మొత్తం ఖాళీలు:** 140
- **పోస్టులు:** అసిస్టెంట్ కమాండెంట్
- **విభాగాలు:** జనరల్ డ్యూటీ, టెక్నికల్ (మెకానికల్/ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్)
- **అర్హతలు:** జనరల్ డ్యూటీ పోస్టులకు డిగ్రీ ఉత్తీర్ణత. ఇంటర్ లేదా డిగ్రీ స్థాయిలో మ్యాథ్స్, ఫిజిక్స్ సబ్జెక్టులుగా చదివి ఉండాలి.
- టెక్నికల్ పోస్టులకు బీఈ/బీటెక్‌లో నేవల్ ఆర్కిటెక్చర్, మెకానికల్ లేదా మెరైన్ లేదా మెకట్రానిక్స్ లేదా తత్సమానమైన కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి. దీనితోపాటు ఇంటర్/డిగ్రీ స్థాయిలో మ్యాథ్స్, ఫిజిక్స్ చదివి ఉండాలి.
- **ఎంపిక:** కోస్ట్‌గార్డ్ కామన్ అడ్మిషన్ టెస్ట్, పీఎస్‌బీ, ఫైనల్ సెలక్షన్ బోర్డ్, మెడికల్ టెస్ట్‌ల ద్వారా చేస్తారు. దీనిలో ఇంగ్లిష్, రీజనింగ్, న్యూమరికల్ ఎబిలిటీ, జనరల్ సైన్స్, మ్యాథమెటికల్ ఆప్టిట్యూడ్, జనరల్ నాలెడ్జ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు.
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** డిసెంబర్ 24
- **వెబ్‌సైట్:** https://joinindiancoastguard.cdac.in

**ఎంఎస్ఎంఈ ఉచిత కోర్సులు**

హైదరాబాద్‌లోని ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ (సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టూల్ డిజైన్) కింద ఉచిత కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రకటన విడుదల చేసింది.

- **కోర్సులు:** ఆటో క్యాడ్, హైపర్‌మెష్, 3డీ ప్రింటింగ్, మాస్టర్ క్యామ్, ఏఐ&డీఎల్, ఐఓటీ, వర్చువల్ రియాలిటీ, ఇండస్ట్రీ 4.0 సొల్యూషన్స్, మైక్రో కంట్రోలర్ ప్రోగ్రామ్, మేనేజ్‌మెంట్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్, సీఎన్‌సీ, డిజిటల్ డిజైన్ అండ్ వెరిఫికేషన్ తదితరాలు
- **అర్హతలు:** డిప్లొమా, డిగ్రీ, ఇంజినీరింగ్
- **వయస్సు:** 18 ఏండ్లు నిండినవారు
- మొదట వచ్చిన వారికి మొదటి ప్రాధాన్యం ఇస్తారు.
- **వివరాలకు వెబ్‌సైట్:** www.citdindia.org

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- పాలిటీ, సోషల్ స్టడీస్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# చందుపట్ల శాసనాన్ని వేయించింది ఎవరు?

**పోటీ పరీక్షల ప్రత్యేకం**
**చరిత్ర బిట్స్**

### డిసెంబర్ 14 తరువాయి

**21. 1946-1951 మధ్య తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభించిన వ్యక్తిగా ఎవరిని అందరూ గుర్తు పెట్టుకుంటారు?**
1) శాంతి సౌందరాజన్
2) చిట్యాల ఐలమ్మ
3) వారాల పోచమ్మ
4) దేవకి యశోద

**22. కింది వాటిలో సరికానిది గుర్తించండి.**
1) డా. బీఆర్ అంబేద్కర్ చిన్న రాష్ట్రాల ఆవశ్యకతను సమర్థించారు
2) మాసుమాబేగం తెలంగాణ ప్రాంతీయ కమిటీ మొదటి వైస్ చైర్మన్
3) 1957లో తెలంగాణ మహాసభను స్థాపించారు
4) తెలంగాణ నాన్‌గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేఆర్ ఆమోస్

**23. జతపరచండి.**
ఎ. తెలంగాణ పోరుయాత్ర 1. బీజేపీ
బి. తెలంగాణ ప్రజాయాత్ర 2. సీపీఐ
సి. తెలంగాణ విద్యార్థి రణభేరి 3. ఏబీవీపీ
డి. తెలంగాణ యుద్ధభేరి 4. తెలంగాణ సంఘర్షణ సమితి
1) ఎ-1, బి-2, సి-4, డి-3 2) ఎ-1, బి-2, సి-3, డి-4
3) ఎ-2, బి-1, సి-3, డి-4 4) ఎ-4, బి-3, సి-2, డి-1

**24. కింది వాటిలో వరుసక్రమాన్ని గుర్తించండి.**
ఎ. తెలంగాణ ప్రజాఫ్రంట్‌ను గద్దర్ ఏర్పాటు చేశారు
బి. తెలంగాణ ధూంధాం మొదటిసారి కామారెడ్డిలో నిర్వహించారు
సి. భారతీయ కమ్యూనిస్ట్ పార్టీ జోడేఘాట్ నుంచి హైదరాబాద్ వరకు తెలంగాణ పోరు యాత్రను చేపట్టారు
డి. భారతీయ జనతాపార్టీ హైదరాబాద్ నుంచి భద్రాచలం వరకు పోరు తెలంగాణ కార్యక్రమాన్ని నిర్వహించారు
1) బి, ఎ, సి, డి 2) బి, ఎ, డి, సి
3) ఎ, బి, సి, డి 4) సి, డి, బి, ఎ

**25. జతపరచండి.**
ఎ. అంపశయ్య నవీన్ 1. పంతులమ్మ
బి. సంగిశెట్టి శ్రీనివాస్ 2. వేగుచుక్కలు
సి. దేవులపల్లి రామానుజరావు 3. కాలరేఖలు
డి. మాదిరెడ్డి సులోచన 4. షబ్నవీసు
1) ఎ-3, బి-4, సి-2, డి-1
2) ఎ-4, బి-3, సి-2, డి-1
3) ఎ-1, బి-2, సి-3, డి-4
4) ఎ-3, బి-4, సి-1, డి-2

**26. 2002లో రాష్ట్ర ప్రభుత్వం జీవో నం 610 అమలుపరిచిన తీరును పరిశీలించడానికి పెట్టిన కమిషన్ పేరు?**
1. జయభారత్‌రెడ్డి కమిషన్
2. జె.ఎం. గిర్‌గ్లాని కమిషన్
3. కె.ఆర్. ఆమోస్ కమిషన్
4. పురుషోత్తమరావు కమిషన్

**27. పెద్దమనుషుల ఒప్పందం ప్రకారం కింది శాఖల్లో రెండింటిని తెలంగాణ వారికి కేటాయించాలి, అవి ఏవి?**
1. హోం, ఆర్థిక, రెవెన్యూ, విద్య, వాణిజ్యం, పరిశ్రమ
2. హోం, రెవెన్యూ, పరిశ్రమలు, విద్య, ప్లానింగ్
3. హోం, ఆర్థిక, రెవెన్యూ, ప్లానింగ్ అభివృద్ధి, వాణిజ్యం, పరిశ్రమలు
4. ఆర్థిక, విద్యుచ్ఛక్తి, పరిశ్రమలు, విద్య, రూరల్ డెవలప్‌మెంట్

**28. సరికాని జతను గుర్తించండి?**
1. తెలంగాణ అమరవీరుల దినం- 1969, మే 17
2. తెలంగాణ నిరసన దినం 1969, జూన్ 2
3. తెలంగాణ వంచన దినం- 1969, ఏప్రిల్ 20
4. తెలంగాణ మహిళ దినం- 1969, జూన్ 17

**29. ప్రతిపాదన (ఎ) - 1990 నుంచి ప్రబలిన నూతన మార్కెట్ ఆర్థిక వ్యవస్థ ఫలాల వల్ల ఆంధ్రాలోని పాలకవర్గం లాభపడింది.**
**కారణం (ఆర్):** అభివృద్ధి పేరుతో గల లోటుపాట్లన్నీ తెలంగాణ ప్రజలు భరించవలసి వచ్చింది?
1. (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ)కు సరైన వివరణ
2. (ఎ), (ఆర్) నిజం, (ఆర్) (ఎ) కు సరైన వివరణ కాదు
3. (ఎ) నిజం, (ఆర్) తప్పు
4. (ఎ) తప్పు, (ఆర్) నిజం

**30. ఉస్మానియా, కాకతీయ విద్యార్థుల నాయకత్వంలో జరిగిన ఉద్యమాలను కాలానుక్రమంలో అమర్చండి?**
1. తెలంగాణ విద్యార్థి గర్జన
2. చలో అసెంబ్లీ
3. తెలంగాణ విద్యార్థి మహాగర్జన
4. కాకతీయ యూనివర్సిటీ విద్యార్థులు నిర్వహించిన విద్యార్థుల పొలికేక
సరైన జవాబును గుర్తించండి?
1. ఎ, బి, సి, డి 2. బి, ఎ, డి, సి
3. సి, బి, ఎ, డి 4. సి, డి, బి, ఎ



**31. 1961, జూన్‌లో ఆంధ్రప్రదేశ్ శాసనసభలో చేసిన కింది ప్రవచనాల్లో సరికానిది ఏది?**
1. తెలంగాణ ప్రజలకు ముఖ్య అవసరాలను తీర్చడానికి ప్రభుత్వం ఎంతో తొందరగా చర్యలు తీసుకుంటే అంత తొందరగాను, తెలంగాణ, ఆంధ్ర ఉభయ ప్రాంతాల మధ్య ఎమోషన్ ఇంటిగ్రేషన్ భావనాత్మక ఏకీకరణ రావడానికి అవకాశం ఉంటుంది- పి.వి. నరసింహారావు
2. తెలంగాణలో ఉన్న సెక్యూరిటీ, రెవెన్యూ మిగులును ఆంధ్రాలో ఖర్చుపెట్టారు. ఈ తెలంగాణ డబ్బు, నాలుగైదు కోట్లు అదనంగా ఖర్చుపెట్టి ఉంటే తెలంగాణ బాగా అభివృద్ధి చెంది ఉండేది- పీ సుందరయ్య
3. విశాలాంధ్ర ఏర్పడి 5 సంవత్సరాలు అవుతుంది. కానీ ఎమోషన్ ఇంటిగ్రేషన్ జరగలేదు. దీనికి సంజీవరెడ్డి అవలంబించిన విధానాలే ముఖ్యకారణం- రావి నారాయణ రెడ్డి
4. తెలంగాణ డబ్బు అపహరించాలనే ఉద్దేశం ఎవరికీ లేదు. సమస్యను ఏ విధంగా పరిష్కరించాలనే ఆలోచిస్తున్నాం- నీలం సంజీవరెడ్డి

**32. కింది వాటిని జతపరచండి.**
జాబితా-1 జాబితా-2
1. వికార్-ఉల్-ఉమ్రా ఎ. పురానా హవేలి
2. కమాల్ ఖాన్ బి. ఫలక్‌నామా ప్యాలెస్
3. సాలార్‌జంగ్-1 సి. దివాన్ దేవిడి
4. మహబూబ్ అలీఖాన్ డి. కింగ్ కోఠి
సరైన సమాధానం గుర్తించండి.
1. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
2. 1-డి, 2-ఎ, 3-సి, 4-బి
3. 1-సి, 2-బి, 3-డి, 4-ఎ
4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**33. నిజాం పాలనలోని అధికా రులను, వారి అధికారాలను జతపరచండి.**
జాబితా-1 జాబితా-2
1. దేశ్‌ముఖ్‌లు ఎ. రెవెన్యూ కాంట్రాక్టర్
2. సర్ బస్తేదార్లు బి. రెవెన్యూ కలెక్టర్
3. సదర్- ఉస్- సుదుర్ సి. సివిల్, క్రిమినల్ పరిపాలన
4. ఖాజి-ఎ-సుబాహ్ డి. ధర్మకర్తృపు శాఖ
సరైన సమాధానం గుర్తించండి.
1. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి
2. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
3. 1-డి, 2-ఎ, 3-బి, 4-సి
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**34. కింది ప్రవచనాల్లో తెలం గాణలో భూదాన ఉద్యమానికి సంబంధించి సరికానిది ఏది?**
1. భూదాన్ ఉద్యమం ద్వారా సేకరించిన భూమిని దానం చేసేందుకు 'భూదాన్ యజ్ఞసమితి' అనే సంస్థను స్థాపించి ఉమ్మెత్తుల కేశవరావు కన్వీనర్‌గా నియమించబడ్డాడు
2. వినోభాభావే రెండవ భూదాన్ ఉద్యమ యాత్ర ఖమ్మం జిల్లా మన్నెగుడెం నుంచి 1954లో ప్రారంభించాడు
3. భూదాన్ ఉద్యమానికి మద్దతుగా 1956, ఫిబ్రవరి 6న విద్యార్థులు ఊరేగింపు చేసి వీవీ కాలేజీ ఆవరణలో బహిరంగ సభను నిర్వహించారు.
4. ఉద్యమాన్ని ఆచార్య వినోబాభావే ప్రారంభించాడు. 1951, ఏప్రిల్ 15న ఆయన శివరాంపల్లి నుంచి తెలంగాణ పర్యటన ప్రారంభించాడు.

**35. కింది రచయితలు వారి రచనలతో జతపరచండి.**
జాబితా-1 జాబితా-2
1. అల్లం నారాయణ ఎ. తెలంగాణ జైత్రయాత్ర
2. ఘంటా చక్రపాణి బి. ప్రాణహిత
3. ఎన్ గోపి సి. సలాం హైదరాబాద్
4. పి. లోకేశ్వర్ డి. తంగేడు పూలు
1. 1-సి, 2-ఎ, 3-బి, 4-డి
2. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
3. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి
4. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి

**36. కింది వారిని వారు అమరులైన ప్రదేశాలతో జతపరచండి.**
1. యాదిరెడ్డి ఎ. శాస్త్రి భవన్, న్యూఢిల్లీ
2. శ్రీకాంతాచారి బి. అంబేద్కర్ విగ్రహం ఎల్.బి. నగర్
3. యాదయ్య సి. ఓయూ క్యాంపస్
4. ఇషాన్ రెడ్డి డి. ఎస్.సి.సి. గేట్
సరైన సమాధానం గుర్తించండి.
1. 1-ఎ, 2-బి, 3-డి, 4-సి 2. 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
3. 1-బి, 2-సి, 3-డి, 4-ఎ 4. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి

**37. కింది వాటిలో సరికానిది ఏది?**
1. ఆర్టికల్ 3 ప్రకారం పార్లమెంట్‌కు కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడానికి అధికారం ఉంటుంది
2. గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ (జీఓఎం)కు వి. నారాయణ స్వామి ప్రత్యేక ఆహ్వానితుడు
3. ప్రత్యేక తెలంగాణ ఏర్పరచాలని కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం 2013, జూలై 20న ఓ తీర్మానం చేసింది.
4. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎంపీలకు కాంగ్రెస్ కార్యనిర్వాహక వర్గం తెలంగాణ విషయంలో ఎందుకు నిర్ణయం తీసుకుందో వివరించడానికి కాంగ్రెస్ నాయకత్వం ఏకే ఆంటోని అధ్యక్షతన ఒక కమిటీని 2013, జూలై 30న నియమించింది

**38. కింది రాజకీయ సంస్థలను వాటిని స్థాపించిన వారిని జతపరచండి.**
జాబితా-1 జాబితా-2
1. నవతెలంగాణ పార్టీ ఎ. ఇంద్రారెడ్డి
2. తెలంగాణ సాధన సమితి బి. నాగం జనార్థన్ రెడ్డి
3. జై తెలంగాణ పార్టీ సి. టి. దేవేందర్ రెడ్డి
4. తెలంగాణ నగారా సమితి డి. ఆలె నరేంద్ర
సరైన సమాధానం గుర్తించండి.
1. 1-బి, 2-ఎ, 3-డి, 4-సి 2. 1-డి, 2-బి, 3-సి, 4-ఎ
3. 1-ఎ, 2-డి, 3-బి, 4-సి 4. 1-సి, 2-డి, 3-ఎ, 4-బి

**39. కింది వాటిని జతపరచండి.**
జాబితా-1 జాబితా-2
1. మోటుపల్లి శాసనం ఎ. కేతన
2. చందుపట్ల శాసనం బి. రుద్ర దేవుడు
3. నీతిసారం సి. గణపతిదేవుడు
4. ఆంధ్రభాషా భూషణం డి. పువ్వుల ముమ్మడి
సరైన సమాధానం గుర్తించండి.
1. 1-డి, 2-సి, 3-ఎ, 4-బి
2. 1-డి, 2-సి, 3-బి, 4-ఎ
3. 1-బి, 2-ఎ, 3-సి, 4-డి
4. 1-ఎ, 2-బి, 3-సి, 4-డి

**40. కింది వాటిలో సరైనది గుర్తించండి.**
ఎ. శాతవాహనుల కాలంలో వ్యవసాయం ఆదాయానికి ప్రధాన ఆధారం
బి. వ్యవసాయ ఉత్పత్తిలో సగం భూమిశిస్తుగా వసూలు చేశారు
సి. తొలి శాతవాహనులు వైదిక మతాన్ని అనుసరించారు
డి. మలి శాతవాహనులు బౌద్ధ మతాన్ని పోషించారు
1. బి, సి
2. ఎ, సి, డి
3. ఎ, బి, సి, డి
4. ఎ, బి

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 21.2 | 22.3 | 23.2 | 24.1 |
| 25.1 | 26.2 | 27.3 | 28.3 |
| 29.2 | 30.4 | 31.4 | 32.2 |
| 33.1 | 34.2 | 35.4 | 36.1 |
| 37.3 | 38.4 | 39.1 | 40.2 |

డా.మంతెన రవికుమార్
విషయనిపుణులు
ఆలూర్,నిజామాబాద్

